జై శ్రీమన్నారాయణ !

శ్రీమతే నారాయణాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

998 వ శ్రీరామానుజ జయన్తి సందర్భముగా

# శ్రీ రామానుజ ఆరాధనోత్సవాలు

సహస్రగళార్చన, నృత్యార్చన

స్థలము : KDR పాలిటెక్నిక్ గ్రౌండ్స్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా, తేది : 21.05.2015




## 21.05.2015 గురువారం

ఉ॥ 6 గం.ల నుండి 8 గం.ల వరకు **శ్రీరామానుజుల ఊరేగింపు**

రామాలయం, సాయినగర్ నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు

ఉ॥ 8.30 గం.ల నుండి **తిరుమంజనం (అభిషేకం)**

ఉ॥ 9.30 నుండి **తీర్థప్రసాద గోష్ఠి**

సా॥ 4 గం.ల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నుండి

KDR పాలిటెక్నిక్ గ్రౌండ్స్ వరకు **శోభాయాత్ర**

ఆచార్య ఆరాధన, రామానుజుల కీర్తనలతో **సహస్రగళార్చన,**

1000 మందితో **నృత్యార్చన**





## భగవద్బంధువులకు శుభాహ్వానము

Email : jiva@chinnajeeyar.org, raghu.ayyaluri@gmail.com visitus : www.chinnajeeyar.org

ప్రియ భగవద్బంధువులారా !

ప్రవహించే నదికి రెండు ప్రక్కల గట్టు ఎంతో అవసరం. లేకపోతే తీరప్రాంత వాసులకు, పంట పొలాలకు తిప్పలు తప్పవు. అలాగే మానవ జీవన ప్రవాహానికి జ్ఞానము, ఆచరణ అనే రెండు గట్టులు తప్పనిసరి.

మనిషికి ఎన్ని సంపదలు ఉన్నా జ్ఞానం లేకపోతే పశువు అవుతాడు. జ్ఞానం కల్గినవాడు ఈ భూమిని పునీతం చేస్తాడు. అసలు జ్ఞానం అంటే ఏమిటి? పుస్తకాలను పుంఖాను పుంఖాలుగా చదివితే వచ్చేది పుస్తక జ్ఞానమే. నేను ఎవరు? నేను ఎక్కడ నుండి వచ్చాను? నేను ఏం చేయాలి? వీటి గురించి తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము. జ్ఞానానికి ప్రయోజనం మనం సుఖంగా బ్రతకడం.

ఈ రోజు బాగుంటే చాలు అనుకునేవారు కొందరు. ఈ నెల అంతా బాగుండాలని మరికొందరు. ఈ సంవత్సరం అంతా బాగుండాలని ఇంకొందరు. ఈ జన్మ అంతా బాగుండాలని మరికొందరు కోరుతూ ఉంటారు.

వివేకవంతుడు నేను ఎన్ని జన్మలెత్తితే అన్ని జన్మలలోను సుఖంగా ఉండాలని కోరుకుంటాడు. పై వారు అందరూ సుఖంగా ఉండాలంటే కోరిక ఒక్కటి ఉంటే చాలదు. అది పొందడానికి ఏం చేయాలో తెలుసుకోవాలి. ఈ లోకంలో సుఖంగా బ్రతకడానికి సామాన్య జ్ఞానం ఉంటే సరిపోతుంది. అంటే డబ్బు సంపాదనకి కావలసినంత జ్ఞానం ఉంటే చాలు. **"కూటి కోసం కోటి విద్యలు."** శాశ్వతమైన సుఖాన్ని పొందడానికి విశేషమైన జ్ఞానం అవసరం. అమ్మో ! ఇదేదో కష్టం అని భయపడనక్కరలేదు.

ఒక సద్గురువు బోధించే మార్గంలో పయనించేవాడికి ఇది చాలా సులువు. సద్గురువు అంటే తెలిసిన దానిని ఆచరణలో చూపించగల మహానీయుడు. అటువంటి వారిని ఆశ్రయించాలి. ఈ మహానుభావుల మార్గనిర్దేశం ప్రజల అవసరాలు తీర్చే నిజాయితీ గల మంచి నాయకులను, విద్యావేత్తలను అందించి సమాజాన్ని రక్షిస్తుంది.

అటువంటి సద్గురువులకు ఆదర్శం - **"శ్రీ భగవత్ రామానుజులు."** వీరు 11వ శతాబ్దంలో శ్రీ పెరుంబుదూరు గ్రామంలో అవతరించారు. ఆనాటి వారి ప్రభోదాలు, సమాజంలోని అన్నివర్గాల వారిపై విశేష ప్రభావం చూపించాయి. **"తాము నరకానికి పోయినా పరవాలేదు. అందరూ సుఖంగా ఉంటే చాలునని"** ఆలయగోపురాన్ని ఎక్కి మంత్రరాజాన్ని అందరికి అందించిన ఆది గురువు భగవత్ రామానుజులు.

అంటరానివారని సమాజం నిర్లక్ష్యం చేసిన బడుగువర్గాల ప్రజలను పవిత్ర కులోద్భవులుగా (తిరుకులత్తార్) సంబోధించి, వారిని అక్కున చేర్చుకుని ఆలయ ప్రవేశం చేయించిన గొప్ప **సమతామూర్తి మన రామానుజులు.**

ఇటువంటి పవిత్రమూర్తి అవతరించి 2017వ సంవత్సరానికి వెయ్యి సంవత్సరాలు నిండనున్నాయి. (సహస్రాబ్ది) నేటి సమాజానికి ఆదర్శమూర్తిగా నిలిచిన మన రామానుజుల భావాలను మనమూ పంచుకుందాం! రండి! అని **"The Statue of Equality" 'భగవత్ రామానుజ సమతామూర్తి' అనే పేరుతో 216 అడుగుల లోహమయ విగ్రహాన్ని మన శంషాబాద్‌లోని శ్రీరామనగరంలో శ్రీశ్రీశ్రీ చిన్న జీయరు స్వామి వారు సాక్షాత్కరింపచేస్తున్నారు.** దానికి ముందుగా శ్రీరామానుజుల వారి వైభవాన్ని తెలియచేస్తూ ఒక్కొక్క నెల ఒక జిల్లాలో **"శ్రీ రామానుజ శోభాయాత్ర"** జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ చిన్న జీయరు స్వామివారి మార్గనిర్దేశంలో, ఎందరో పరమహంస పరివ్రాజకులు, ఆచార్యులు, ఉభయవేదాంత పండితుల నేతృత్వంలో, ఒక్కరోజు కార్యక్రమాన్ని జరుపుకుందాం.

మన ప్రాంతంలో జరిగే ఈ కార్యక్రమంలో మనమంతా పాల్గొని ఆచార్యసేవలో తరిద్దాం !

**21.5.2015న - వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా**

సహస్రగళార్చన, నృత్యార్చనలో పాల్గొనదలచిన ఆసక్తిపరులు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

**సెల్ నెం : 9440348847, 9676623408, 9440645041, 9441303368**

**భగవత్ రామానుజ భక్తమండలి**

**వికాస తరంగిణి, మహబూబ్‌నగర్ జిల్లా కమిటి**